# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 03  సంచిక : 134  శనివారం  21-02-2026  పేజీలు : 4  వెల : 2/-



క్రై కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


# కేంద్రంలో ఏఐ మంత్రిత్వ శాఖ ఉండాలి..

## రేవంత్ రెడ్డి



ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. కీలక ప్రసంగం చేశారు. ప్రస్తుతం ఏఐకి మనిషి కంటే ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఏఐ కోసం ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ మెరుగుపరుచుకోవాలని టెకీలను రేవంత్ రెడ్డి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు (ఏఐ సమ్మిట్)కు దేశ, విదేశాల నుంచి అతిథులు హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచం దూసుకెళ్తోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. అందులో ఏఐ రాకతో మరింత వేగం పెరిగిందని తెలిపారు. అదే సమయంలో ఈ ఏఐ టెక్నాలజీలో భారత్ కూడా పరుగులు పెట్టాలంటే దాని కోసం కేంద్ర ప్రభుత్వంలో స్పెషల్‌గా ఒక మంత్రిత్వ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఏఐ వినియోగం, కంట్రోల్, మార్గదర్శకాలు, నేషనల్ సెక్యూరిటీ వంటి అంశాలను ఈ మంత్రిత్వ శాఖ అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజాలన్నీ ఈ ఏఐ సదస్సుకు వచ్చాయని.. మనం చేసే ఆలోచనలే జీవితాలు మార్చేస్తాయని తెలిపారు. మనుషుల కంటే ఏఐకి మరిన్ని ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సమాజంలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఏ విధంగా మార్చాయో.. ఇప్పుడు ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక టెక్నాలజీ అని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఏఐ కేవలం ఇంకో టెక్నాలజీ మాత్రమే కాదని.. మానవ పరిణామ క్రమంలో చాలా కీలక మలుపు అని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న మెషీన్లు, టెక్నాలజీల లాగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని.. సమాచారాన్ని విశ్లేషించగలదని.. దానికి అనుగుణంగా నిర్ణయాలు కూడా తీసుకుంటుందని వెల్లడించారు. అయితే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏఐ టెక్నాలజీలో పోటీ మొదలైందని.. ఏఐలో కొన్ని దేశాలు, కంపెనీలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పారిశ్రామిక విప్లవాల్లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడాన్ని గుర్తు చేసిన సీఎం రేవంత్.. ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని ముందస్తు జాగ్రత్తలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అప్రతిహత విజయాలు దక్కించుకున్న భారత్.. ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. భారత్‌కు నేషనల్ ఏఐ రోడ్‌మ్యాప్ చాలా అత్యవసరమని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఏఐ డెవలప్‌మెట్‌కు సంబంధించి ప్రతీ దశలో సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫామ్‌లు, అప్లికేషన్లు వంటి స్పష్టమైన వ్యూహాలతో భారత్ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రపంచంలో ఏఐ తెస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే హైదరాబాద్‌లో అలాంటి ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరల్డ్ క్లాస్ రీసెర్చ్‌లు చేసేందుకు దేశంలో ఏఐ యూనివర్సిటీని నెలకొల్పాలని సూచించారు.ఏఐ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఉద్యో గాల కోతపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏఐ కారణంగా కొన్ని రంగాల్లో ఉద్యోగాలు పోవడం ఖాయమన్నారు. అదే సమయంలో మనం కొత్తగా స్కిల్స్ నేర్చుకోవడం, ఉన్న వాటిని అప్ గ్రేడ్ చేసుకోవడం ద్వారా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ స్టార్టప్‌లకు సపోర్టు చేసేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్త ఏఐ ఆవిష్కరణల కోసం ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం రెడీగా ఉందని ప్రకటించారు.

## చిలుకూరు మండలంలో పదవ తరగతి అంతర్గత మూల్యాంకనంపై పరిశీలన చేసిన బృందం



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 20 కోదాడ నియోజకవర్గం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండలం పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బేతవోలు, జెర్రిపోతుల గూడెం, ఆచార్యుల గూడెం తదితర పాఠశాలలో పదవ తరగతి అంతర్గత మూల్యాంకన ప్రక్రియను పరిశీలన చేసిన బృందాలు, సందర్శించి సమీక్షించాయి.

పదవ తరగతి విద్యార్థుల మూల్యాంకనంలో వంద మార్కులలో సంగ్రహణాత్మక మూల్యాంకనానికి 80 మార్కులు కేటాయించగా, నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా విద్యార్థుల ప్రతిస్పందనలు, రాతపనులు, ప్రాజెక్టు పనులు, లఘు పరీక్షలకు వరుసగా ఐదు మార్కుల చొప్పున మొత్తం 20 మార్కులు కేటాయించిన విధానాన్ని బృందం పరిశీలించింది.

ఈ పరిశీలన బృందంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పోదిల సైదయ్య, సబ్జెక్టు ఉపాధ్యాయులు గుండు ఆదినారాయణ, వై రవి కుమార్, పబ్బతి ఉపేందర్, పుట్టపాక నరసింహారావు, వి రామ నర్సింహారావు, కె వెంకన్న తదితరులు సభ్యులుగా వ్యవహరించారు. వివిధ పాఠశాలల సందర్శనలో భాగంగా మండల విద్యాధికారి మాగి గురవయ్య, ప్రధానోపాధ్యాయులు జనపనేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలనలో భాగంగా రికార్డులు, విద్యార్థుల పనితీరు, మూల్యాంకన విధాన అమలు తదితర అంశాలను బృందం సమీక్షించి పాఠశాలలకు అవసరమైన సూచనలు అందించినట్లు అధికారులు తెలిపారు.

## చిలుకూరులో సంఘ బంధం భవనం నిర్మాణానికి శంకుస్థాపన



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 20 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనం శంకుస్థాపన కార్యక్రమం మండల కేంద్రంలోని 10 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న, సంఘ బంధం భవన పనులకు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, నాగయ్య ఎంపీడీవో గిరిబాబు, శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానుసారం వారు మాట్లాడుతూ, భావన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహారావు, కార్యదర్శి షరీఫ్ ఉద్దీన్, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మార్కెట్‌కు టమాట తెచ్చి...



టమాట రేట్లు దారుణంగా పడిపోవడంతో.. ఓ రైతు కీలక నిర్ణయం తీసుకున్నాడు. టమాటా పంటను మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడ గిట్టుబాటు ధర లేకపోవడంతో.. అక్కడికి వచ్చిన ప్రజలకు ఉచితంగా తన టమాట పంటను మొత్తం పంచిపెట్టాడు. ఫ్రీగా టమాటలు ఇస్తున్నారనే విషయం తెలియడంతో స్థానికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పండించిన పంటకు ధర లేకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు టమాటలను కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు. ప్రస్తుతం టమాటకు ధర లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

2లో

## రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా కల్వకుర్తిని తీర్చిదిద్దుతాము.....

- ఇక్కడ అవినీతికి తావు లేదు... నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తాం....
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...
- ఎచైర్మన్ రత్నమాల ఆనంద్ కుమార్..



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్. వైస్ చైర్మన్ గా షానవాజ్ ఖాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణరెడ్డి. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్. ఠాగూర్ బాలాజీ సింగ్. హాజరయ్యారు. అనంతరం ప్రాంగణం లో ఏర్పాటుచేసినటువంటి కార్యక్రమంలో మాట్లాడుతూ... ముందుగా చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజలకు మేము అందుబాటులో ఉండి ఎలాంటి అవినీతి జరగకుండా రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా కల్వకుర్తి మున్సిపాలిటీ తీర్చిదిద్దుతామని 24 గంటలు కలవకృతిలో ఉండి ప్రజలకు సేవ చేస్తాము ఇప్పటికే పట్టణ అభివృద్ధి చాలావరకు జరిగింది ఇటీవల మేము పలు కాలనీలలో ప్రచారంలో భాగంగా చాలా సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వీటన్నిటిని కూడా నేటి నుండే మేము స్పందించి ప్రతి ఒక్కరికి మరియు పట్టణ అభివృద్ధికి పూర్తిగా మా వంతు సపోర్ట్ చేస్తూ అభివృద్ధి 100% చేస్తాము అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు మమ్మల్ని మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మమ్మల్ని ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ.. ప్రజల నిర్ణయం మేము ఏకీభవిస్తాము. ప్రజల తీర్పును మేముకి స్వాగతిస్తాము.. మేము అధికారంలో మరో మూడు సంవత్సరాలు ఉంటాము. ఎవరు ఎన్ని అపోహలు చెప్తున్నా కూడా ప్రజలకు మేము వారిదిగా ఉంటూ మేము ఆమనగల్ కల్వకుర్తి అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తాము. అదేవిధంగా కొందరు మాట్లాడే మాటలకు తల తోక తొండం లేని విధంగా మాట్లాడడం సరైనది కాదు. అయినా కూడా వాటిని మేము పట్టించుకోము మాకు ప్రజల కోసం మాత్రము మేము పని చేస్తాము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాము ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రజలకు ఎల్లవేళల కాంగ్రెస్ పార్టీ సపోర్టు ఉంటుంది ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో. కల్వకుర్తి పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్. ఆర్డిఓ జనార్ధన్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ మహమూద్ షేక్. ఎమ్మార్వో ఇబ్రహీం. డి.ఎస్.పి వెంకట్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన 14 మంది కౌన్సిలర్లు. పార్టీ శ్రేణులు పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్కెట్‌కు టమాట తెచ్చి...



టమాట రేట్లు దారుణంగా పడిపోవడంతో.. ఓ రైతు కీలక నిర్ణయం తీసుకున్నాడు. టమాటా పంటను మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడ గిట్టుబాటు ధర లేకపోవడంతో.. అక్కడికి వచ్చిన ప్రజలకు ఉచితంగా తన టమాట పంటను మొత్తం పంచిపెట్టాడు. ఫ్రీగా టమాటలు ఇస్తున్నారనే విషయం తెలియడంతో స్థానికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పండించిన పంటకు ధర లేకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు టమాటలను కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు. ప్రస్తుతం టమాటకు ధర లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

భారీగా పెట్టుబడి పెట్టి టమాట పంటను పండించి.. కోసి మార్కెట్‌కు తీసుకువస్తే.. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వినియోగదారులకు మాత్రం టమాట అంత తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్యలో ఉన్న దళారులే టమాటపై భారీగా లాభాలు పొందుతున్నారు. అటు రైతులు, ఇటు వినియోగదారులకు లాభాలు లేకుండా.. దళారులే కొట్టేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు.. టమాటను మార్కెట్‌కు తీసుకువచ్చి ధర లేక పారబోయడం, కనీసం మార్కెట్ ఖర్చులు కూడా రాకుండా బాధపడటం చూస్తూనే ఉన్నాం. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ రైతు.. తాను పండించిన టమాట పంటను తీసుకుని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మార్కెట్‌కు వచ్చాడు. అయితే కిలో టమాటకు దళారులు కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తుండడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కొత్తగూడలో ఫిబ్రవరి 20వ తేదీన (శుక్రవారం) సంత కావడంతో గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన ఒక రైతు ఆటోలో టమాటాలను తీసుకొచ్చాడు. అయితే టమాట పంటను కొనుగోలు చేసేందుకు అక్కడ వ్యాపారులు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో తమ గ్రామం నుంచి అంతదూరం ఆటోలో టమాట పంటను తీసుకొచ్చిన ఆ రైతు.. మళ్లీ తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక అక్కడే ఉచితంగా పంచిపెట్టాడు. తాను తీసుకొచ్చిన ఆటోలో టమాటాలను ఓపెన్ చేసి.. అక్కడికి వచ్చిన వారికి ఫ్రీగా ఇచ్చేశాడు. దీంతో ఫ్రీగా టమాటాలు వస్తుండటంతో స్థానికులు భారీగా ఎగబడ్డారు. ప్రస్తుతం మార్కెట్‌లో టమాటలకు ధర లేకపోవడంతో టమాట పండించిన రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడి పక్కన పెడితే.. కనీసం వాటిని తెంచడానికి అయిన కూలీల ఖర్చు, మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని.. తమ చేతి నుంచే ఎదురు ఖర్చులు చేయాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టమాటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు. మరికొందరు రైతులు టమాట పంట పండినా.. ధర లేకపోవడంతో.. వాటిని తెంపితే కూలీల ఖర్చు అవుతుందని.. వాటిని అమ్మినా ఆ ఖర్చులు కూడా రావని భావించి.. పొలాల్లోనే అలాగే వదిలేస్తున్నారు. మరికొందరు రైతులు పశువులకు మేతగా టమాటలను వేస్తున్నారు. ఇంకొందరు రైతులు.. తమ పొలాల్లోకి వచ్చి ఎవరైనా ఫ్రీగా కోసుకుని వెళ్లొచ్చని ఆఫర్లు ఇస్తున్నారు. వేలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి టమాట పంటను సాగుచేస్తే.. పంట చేతికి వచ్చిన తర్వాత రేటు దారుణంగా పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు. బయట కూరగాయల మార్కెట్లో మాత్రం వినియోగదారులకు కిలో టమాటా రూ.20 కి తక్కువకు దొరకకపోవడం గమనార్హం.

# చట్నీస్ రెస్టారెంట్‌లో పేలిన ఇడ్లీ స్టీమర్..




చట్నీస్ రెస్టారెంట్‌లో పేలుడు సంభవించింది. కిచెన్‌లో ఉండే ఇడ్లీ స్టీమర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనతో ఆ హోటల్‌లోని కస్టమర్లు బయటికి పరుగులు తీశారు. ఇక కిచెన్‌లో ఉన్న పలువురు సిబ్బందికి గాయాలు అయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో ఉన్న చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు చోటు చేసుకుంది. ఆర్కేపురం ప్రాంతంలోని చట్నీస్ రెస్టారెంట్ కిచెన్‌లో ఉన్న ఇడ్లీ స్టీమర్ పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఒకేసారి భారీ పేలుడు శబ్దం రావడంతో.. అందులో ఉన్న కస్టమర్లు భయంతో పరుగు పరుగున బయటకు వెళ్లిపోయారు. ఇక భారీ శబ్దంతో ఇడ్లీ స్టీమర్ పేలిన ఘటనలో అక్కడే ఉన్న సిబ్బందికి గాయాలు అయ్యాయి. హుటాహుటిన వారిని దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్ర గాయాలు కాగా.. ఒకరి తలకు బలమైన గాయమైనట్లు డాక్టర్లు వెల్లడించారు. మరో ఇద్దరు సిబ్బందికి.. కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిపారు. ఇక చట్నీస్ హోటల్‌లో పేలుడు జరిగిందన్న సమాచారం తెలుసుకున్న ఎల్బీ నగర్ పోలీసులు.. వెంటనే ఘటనా స్థలికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడి కారణంగానే ఇడ్లీ స్టీమర్ పేలినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు. మరోవైపు.. ఇడ్లీ స్టీమర్ పేలుడు జరిగిన కిచెన్‌ను ఎల్బీ నగర్ పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ టీమ్స్ పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ బాగా వేడెక్కడం వల్లే ఈ పేలుడు సంభవించిందా లేక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. పేలుడుకు గల కచ్చితమైన కారణం ఏంటి అనేదానిపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ ఇడ్లీ స్టీమర్ పేలుడుతో హోటల్ సిబ్బందితోపాటు.. స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ పేలుడు ఘటనపై చట్నీస్ హోటల్ యాజమాన్యం ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వకుండా.. ప్రమాదాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోందని స్థానికులు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు.

# కత్తులు, తుపాకులు అవసరం లేదు..



ఓవైసీ బ్రదర్స్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ బిగ్ వార్నింగ్ ఇచ్చారు. తనకు కత్తులు, తుపాకులు అవసరం లేదని.. తన చేతులతోనే చంపేస్తానని హెచ్చరించారు. సెక్యూరిటీ లేకుండా ఎక్కడికి రమ్మంటారో చెప్పండని సవాల్ చేశారు. గతంలో 15 నిమిషాలు సమయం ఇవ్వాలని అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలకు రాజాసింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హిందువులపై అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలకు త్వరలోనే సమాధానం చెప్తామని తెలిపారు. బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రంలో పెను సంచలనంగా మారాయి. మరాఠా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా గురువారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్.. ఎంఐఎం పార్టీ అగ్రనేతలు అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సెక్యూరిటీ లేకుండా వస్తే.. ఎవరి సత్తా ఏంటో చూపిద్దాం అంటూ బహిరంగ సవాల్ చేశారు. ప్రతీ సభలో 15 నిమిషాలు అంటూ ఓవైసీ బ్రదర్స్ కామెంట్లు చేస్తున్నారన్న రాజాసింగ్.. 15 నిమిషాలు కాకుండా 15 ఏళ్లు సమయం ఇచ్చినా వాళ్లు ఏమీ చేయలేరని రాజాసింగ్ ఎద్దేవా చేశారు. ఓవైసీ బ్రదర్స్‌కు దమ్మంటే 15 నిమిషాలు కాదని.. తనకు 5 నిమిషాలు చాలు అని తెలిపారు. అవే డైలాగ్‌లు మళ్లీ మళ్లీ చెబుతూ టైమ్ పాస్ చేయడం మానుకోవాలని రాజాసింగ్ హితవు పలికారు. ఇదే విషయం గతంలో కూడా తాను చెప్పానని.. మళ్లీ ఇప్పుడు కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. ఓవైసీ బ్రదర్స్ సెక్యూరిటీ లేకుండా రావాలని.. తాను కూడా సెక్యూరిటీ లేకుండా వస్తానని సవాల్ విసిరారు. తనకు తుపాకులు, కత్తులు వద్దని.. తన చేతులతోనే చంపేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణం అవుతున్నాయి. ప్లేస్ ఎక్కడో మీరే డిసైడ్ చేయండి అంటూ ఓవైసీ బ్రదర్స్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీ అడ్డాకు రావాలా లేక మీ ఇంటికే రావాలా అంటూ కామెంట్లు చేశారు. దమ్ముంటే ప్లేస్ మీరే డిసైడ్ చేయాలని ఓవైసీ బ్రదర్స్‌కు ఛాలెంజ్ విసిరారు. ఆ 5 నిమిషాల్లో తామేంటో ప్రత్యక్షంగా చూపిస్తానని అక్బరుద్దీన్ ఒవైసీకి రాజాసింగ్ బహిరంగ సవాల్ విసిరారు. డేట్, టైమ్, ప్లేస్ అన్నీ నువ్వే డిసైడ్ చేయ్.. ఎక్కడికైనా రావడానికి తాను రెడీగా ఉన్నానని తెలిపారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గతంలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడారని.. దానికి జవాబు చెప్పే రోజు దగ్గర్లోనే ఉందంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఓవైసీ బ్రదర్స్ రాజకీయాలు ఓల్డ్ సిటీ దాటి బయటికి రావడం లేదని విమర్శలు చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలకు సభకు వచ్చిన యువతను ఉర్రూతలూగించాయి. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఒకప్పుడు భారత్‌పై ఉగ్రదాడి జరిగితే పాకిస్తాన్‌కు లవ్ లెటర్ రాసేవాళ్లని ఎద్దేవా చేసిన రాజాసింగ్.. కానీ ఇప్పుడు మాత్రం నేరుగా సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేసే ప్రభుత్వం ఉందని గత ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఛత్రపతి శివాజీ నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్జికల్ స్ట్రైక్ నేర్చుకున్నారని చెప్పారు.

# ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు..





రాష్ట్రంలో ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు ఇచ్చే ప్రతిపాదన.. ప్రభుత్వం దృష్టిలో ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రోజురోజుకూ స్మగ్లర్ల ఆగడాలు మితిమీరుతున్న నేపథ్యంలో.. వారి ఆట కట్టించేందుకు ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు ఇస్తే ఎలా ఉంటుంది అనే దానిపై ప్రభుత్వం పరిశీలిస్తోందని వివరించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. తెలంగాణలో కొన్ని డ్రగ్స్ ముఠాల ఆగడాలు పెరిగిపోతుండటం.. వారిని పట్టుకునే క్రమంలో రెచ్చిపోతుండటం తీవ్ర సంచలనంగా మారిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆబ్కారీ శాఖ (ఎక్సైజ్ శాఖ) అధికారుల భద్రత, రక్షణ కోసం.. రేవంత్ రెడ్డి సర్కార్ కట్టుబడి ఉందని.. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తేల్చి చెప్పారు. ఇందులో భాగంగానే గంజాయి, డ్రగ్స్ స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు.. ఎక్సైజ్ అధికారుల ఆత్మరక్షణ కోసం వారికి ఆయుధాలు ఇచ్చే అంశం.. ఇప్పుడు సర్కార్ పరిశీలనలో ఉందని తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు అవసరమైన ట్రైనింగ్ ఇచ్చి వారికి ఆయుధాలను అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. తాజాగా తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జూపల్లి.. మాదక ద్రవ్యాలు అనే మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల అవతలికి తరిమికొట్టి.. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే సామాజిక అనర్థాలపై మంత్రి జూపల్లి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు.. తమ విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలను సైతం పణంగా పెట్టి.. గంజాయి ముఠా ఆట కట్టించే క్రమంలో ఇటీవల కానిస్టేబుల్ సౌమ్య చనిపోవడం చాలా దురదృష్టకరం అని మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం స్పందించి ఆమె కుటుంబానికి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ.కోటి ఆర్థిక సాయాన్ని అందించినట్లు గుర్తు చేశారు. నిజామాబాద్‌లో జనవరి 23న అక్రమంగా గంజాయి తరలించే ముఠాను పట్టుకునేందుకు ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య..

# రిటైర్డ్ ఎస్సై మైసయ్య మృతికి కాంగ్రెస్ సర్కార్‌దే బాధ్యత..



రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఫైర్ అయ్యారు. రిటైర్డ్ ఎస్సై మృతికి కాంగ్రెస్ సర్కార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు అందకపోవడంతో.. అనారోగ్యానికి వైద్యం చేయించుకునేందుకు డబ్బులు లేక మాజీ ఎస్సై ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఆయన భార్య ఇప్పటికీ ఆస్పత్రిలో అవస్థలు పడుతోందని మండిపడ్డారు. వెంటనే ఆ రిటైర్డ్ ఎస్సై కుటుంబానికి బకాయిలు చెల్లించి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఏఆర్ ఎస్సై మైసయ్య మృతి నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు .. ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడం, ఆస్పత్రి ఖర్చులకు కూడా డబ్బులు లేక మైసయ్య ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం రాత్రి, పగలు శ్రమించిన ఒక పోలీస్ అధికారికి ఇలాంటి దుస్థితి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ.. ఎక్స్ వేదికగా సుదీర్ఘ ట్వీట్ చేశారు. గతేడాది ఫిబ్రవరిలో రిటైర్ అయిన ఎస్సై మైసయ్యకు సుమారు రూ.60 లక్షల వరకు ప్రభుత్వం నుంచి బకాయిలు రావాలని పేర్కొన్న హరీష్ రావు.. ఏడాది పూర్తైనా ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో అతని కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని తెలిపారు. మైసయ్యతోపాటు ఆమె భార్య కూడా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరి.. కనీసం మెడికల్ బిల్లులు కట్టుకోలేని దయనీయ స్థితిలోకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని నెట్టిందని విమర్శించారు. చివరికి బిల్లు కట్టలేక.. తోటి రిటైర్డ్ పోలీస్ అధికారులు చందాలు వేసుకుని మృతదేహాన్ని ఇంటికి పంపాల్సిన పరిస్థితి రావడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతకానితనానికి, అమానవీయ కోణానికి అద్దం పడుతోందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ఒకవైపు రిటైర్డ్ ఉద్యోగులను బకాయిలు ఇవ్వకుండా ఏడిపిస్తున్న రేవంత్ ప్రభుత్వం.. మరోవైపు విధి నిర్వహణలో ఉన్న పోలీసుల పట్ల కూడా కర్కశంగా వ్యవహరిస్తోందని హరీష్ రావు ఆరోపించారు. రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడుతున్న పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం నరకం చూపిస్తోందని విమర్శించారు. సెలవులు కూడా తీసుకోకుండా డ్యూటీలు చేసే పోలీసులకు ఆర్థికంగా అండగా నిలిచే సరెండర్ లీవ్స్ బిల్లులను కూడా ప్రభుత్వం మంజూరు చేయడం లేదని ధ్వజమెత్తారు. వాళ్ల కష్టానికి, శ్రమకు దక్కాల్సిన డబ్బులను ప్రభుత్వం ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని పేర్కొన్నారు.

# తపాలా శాఖ కీలక నిర్ణయం..




ప్రజలకు పోస్టల్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తూ తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఉదయం మాత్రమే పోస్టల్ సేవలు అందిస్తుండగా.. ఇక నుంచి రాత్రి కూడా సర్వీసులు కొనసాగనున్నాయి. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు పోస్టల్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందుకోసం నగదు చెల్లింపులను కాకుండా కేవలం ఆన్ లైన్ చెల్లింపులను తీసుకుంటున్నారు. రాత్రి పూట పనిచేసే తపాలా ఉద్యోగులను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఒకప్పుడు పోస్టల్ సర్వీసులు ప్రజలకు ఎంతో ఉపయోగపడేవి. లేఖలు, డబ్బులు, వస్తువులు పంపించేందుకు గతంలో తపాలా శాఖ పైనే ప్రజలు ఆధారపడేవారు. రవాణా సౌకర్యాలు పెరగడం, ఇంటర్నెట్, ఫోన్లు, బ్యాంకులు అందుబాటులోకి రావడంతో పోస్టల్ సర్వీసులకు కాలం చెల్లింది. దీంతో తపాలా శాఖ కూడా కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకుని.. ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా అప్‌డేట్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు అందుబాటులో మరిన్ని సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే ఇక నుంచి రాత్రిపూట కూడా పోస్టల్ సేవలను ప్రజలకు అందించాలని నిర్ణయించింది. పోస్టల్ సేవలు నిరంతరాయంగా, వేగవంతంగా కొనసాగుతున్నాయి. తపాలశాఖను క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేస్తోంది. గతానికి భిన్నంగా రాత్రి పూట కూడా పనిచేస్తూ 'సదా మీ సేవలో' అంటున్నారు పోస్టల్ సిబ్బంది. ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు అత్యవసరంగా పంపించే స్పీడ్ పోస్టులను మరింత త్వరగా చేరవేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నేటి ఆధునిక యుగంలో దూసుకుపోతున్న ప్రైవేట్ ఆన్‌లైన్ డెలివరీ వ్యవస్థలతో పోటీపడుతూ ప్రజల ముంగిట నిలుస్తోంది. అయితే దాదాపు 5 నెలల క్రితమే పోస్టల్ శాఖ.. రిజిస్టర్ సేవలను నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఆ రిజిస్టర్ సేవలను స్పీడ్ పోస్ట్ సేవల్లో విలీనం చేసింది. మరోవైపు.. ఇప్పటివరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే పోస్టల్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేవి. కానీ ఇక ఈ స్పీడ్ పోస్ట్ సేవలను రాత్రి మొత్తం నిర్వహించేందుకు భారతీయ తపాల శాఖ ప్రయోగాత్మకంగా నైట్ సర్వీస్ సేవలను మొదలుపెట్టింది. ఈ నైట్ సర్వీసుల్లో భాగంగా రాత్రి 8 గంటల నుంచి ఉదయం 8 వరకు స్పీడ్ పోస్ట్ సేవలను అందిస్తున్నారు. ఇప్పటికే గతేడాది అక్టోబర్ 15వ తేదీన హైదరాబాద్‌లోని అబిడ్స్ జనరల్ పోస్టాఫీస్‌లో ఈ నైట్ స్పీడ్ పోస్ట్ సేవలు ప్రారంభం కాగా.. అవి ప్రస్తుతం మరింత చురుగ్గా సాగుతున్నాయి.




# అదితితో ఇషాన్ డేటింగ్..




ఇషాన్ కిషన్, అదితి హుందియాతో డేటింగ్ చేస్తున్నాడన్న తాత వ్యాఖ్యలతో పెళ్లి వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఇషాన్ తల్లి సుచిత్రాదేవి ఈ రూమర్లను ఖండిస్తూ, ఇప్పుడు క్రికెట్‌పైనే దృష్టి పెట్టాల్సిన సమయమని స్పష్టం చేశారు. ఇషాన్ వయస్సు కూడా చాలా చిన్నదే అన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. పాకిస్తాన్‌పై 77 పరుగులతో మెరిసిన ఇషాన్, కిషన్ వ్యక్తిగత విషయాలను పక్కన పెట్టి టీమ్ విజయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాడు. టీమిండియా యువ వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం మైదానంలోనే కాదు, బయట కూడా వార్తల్లో నిలుస్తున్నాడు. పాకిస్తాన్‌పై టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌కు ఘన విజయం అందించిన ఇషాన్, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇషాన్ తాత అనురాగ్ పాండే ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, మోడల్ అదితి హుందియాతో ఇషాన్ రిలేషన్‌లో ఉన్నాడని వెల్లడించారు. అంతేకాదు "వాళ్లు పెళ్లి చేసుకోవాలంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఇషాన్ ఎవరిని పెళ్లి చేసుకున్నా మేము అంగీకరిస్తాం" అంటూ చెప్పాడు. ఈ మాటలతో ఇషాన్ పెళ్లి త్వరలోనే జరగబోతోందన్న వార్తలు వైరల్‌గా మారాయి. ఈ రూమర్లపై ఇషాన్ తల్లి సుచిత్రాదేవి స్పందిస్తూ స్పష్టత ఇచ్చారు. "ఇది పెళ్లి గురించి మాట్లాడే సమయం కాదు. ఇప్పుడు అతడు పూర్తిగా క్రికెట్‌పైనే దృష్టి పెట్టాలి. ఇంకా చిన్న వయస్సే. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులు చూసి తాత అలా మాట్లాడారు. వృద్ధులు కొంచెం ఎమోషనల్‌గా ఉంటారు" అని ఆమె తెలిపారు. అదేవిధంగా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వొద్దని అభిమానులకు ఆమె సూచించారు. ఇషాన్ తాత అనురాగ్ పాండే గతంలో మాట్లాడుతూ "ఆదితి అతడి గర్ల్‌ఫ్రెండ్. ఆమె మోడల్. పిల్లలు సంతోషంగా ఉంటే మేము కూడా సంతోషమే. ఇషాన్ ఎవరిని పెళ్లి చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు" అని తెలిపారు. ఈ వ్యాఖ్యలే పెళ్లి వార్తలకు కారణమయ్యాయి. పెళ్లి రూమర్ల మధ్యలోనూ, ఇషాన్ ఆటపై ఎలాంటి ప్రభావం పడలేదు. పాకిస్తాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 40 బంతుల్లో 77 పరుగులు చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. కఠినమైన పిచ్‌పై కూడా ధైర్యంగా బ్యాటింగ్ చేసి భారత్‌ను 175 పరుగుల స్కోర్‌కు చేర్చాడు. అంతేకాదు, వికెట్ల వెనుక కూడా చురుకుగా వ్యవహరించి ఉస్మాన్ ఖాన్‌ను స్టంప్ చేయడం ద్వారా కీలక బ్రేక్ ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఇషాన్ మాట్లాడుతూ "ఈ విజయం ఒక్క నాదికాదు. ఇది మొత్తం టీమ్‌ది, అభిమానులది. నేను సింపుల్‌గా ఆడాను. ఇంకా ముందున్న మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలి" అని చెప్పాడు. ఇషాన్ ప్రస్తుతం టీమిండియాతో టీ20 వరల్డ్‌కప్‌లో మంచి ఫామ్‌లో కొనసాగుతున్నాడు. సూపర్-8 దశకు భారత్ అర్హత సాధించడంతో, అతడిపై మరింత బాధ్యత పెరిగింది. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంపై కాకుండా, జట్టు విజయాలపైనే అతడు దృష్టి పెట్టినట్టు స్పష్టంగా తెలుస్తోంది.



# భారత్ బలహీనతను పసిగట్టి, దెబ్బకొడుతున్న ప్రత్యర్థి జట్లు..!




పవన్ కల్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రంపై మరో ఆసక్తికర వార్త వినిపిస్తోంది. వక్కంతం వంశీ కథ అందిస్తున్న ఈ సినిమాను రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండగా, 2027 సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొదట ఈ ప్రాజెక్ట్‌లో ఇమాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం 'నారీ నారీ నడుమ మురారి'తో గుర్తింపు పొందిన సాక్షి వైద్యను కథానాయికగా ఫైనల్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. యూత్ నుంచి ఫ్యామిలీస్ వరకు, మాస్ నుంచి క్లాస్ ఆడియన్స్ వరకు ఆయన సినిమాలు చూడాలని ఎదురుచూస్తుంటారు. ఓ వైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే వరుసగా సినిమాలు చేస్తోన్న ఆయన గతేడాది 'ఓజీ'తో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఆ చిత్రం పవన్‌ని రూ.300 కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఇదే ఉత్సాహంలో పవన్ మరో సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' మూవీ మార్చి 26న విడుదల కానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో భారీ సినిమా రూపుదిద్దుకోనున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించి హీరోయిన్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పవన్‌కి జోడీగా 'ఫౌజీ' బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నట్లుగా ఇటీవల వార్తలొచ్చాయి. పవన్ కళ్యాణ్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని అనుకున్న సురేందర్ రెడ్డి .. ఇమాన్వీ తీసుకోవాలని ఫిక్స్ అయినట్లు వార్తలొచ్చినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇమాన్వీ అయితే తమ హీరో పక్కన బాగుంటుదని మెగా ఫ్యాన్స్ కూడా సంబరపడిపోయారు. అయితే అది జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుతం రేసులోకి మరో హీరోయిన్ ఎంటర్ అయినట్లు తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు సాక్షి వైద్య . ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో హిట్టు అందుకున్న ఈ బ్యూటీని హీరోయిన్‌గా తీసుకోవాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. సాక్షి వైద్య 'ఏజెంట్' మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన ఆ చిత్రానికి సురేందర్ రెడ్డే డైరెక్టర్ కావడం విశేషం. ఆ తర్వాత ఆమె మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'గాండీవధారి అర్జున' మూవీలో నటించింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశ పరిచినా సాక్షి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. అయితే వరుస పరాజయాల నేపథ్యంలోనే ఆమెకు సరైన అవకాశాలు రాలేదు. చివరికి శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'లో ఛాన్స్ దక్కించుకోవడంతో పాటు మంచి హిట్టుని కూడా ఖాతాలో వేసుకుంది. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ మేకర్స్ నుంచి వరుస ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్‌కి జోడీగా సాక్షి వైద్యని తీసుకోవాలనుకుంటున్నారన్న వార్త ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఇదే నిజమైతే ఆమె పంట పండినట్లేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కలయికలో రానున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది, ఎందుకంటే వీరిద్దరి కాంబినేషన్ కోసం అభిమానులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉంటూనే తన సినిమా కట్టుబాట్లను పూర్తి చేసేందుకు పవన్ సిద్ధమవ్వడం, అందులోనూ వక్కంతం వంశీ వంటి పవర్‌ఫుల్ రైటర్ అందించిన స్క్రిప్ట్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నిర్మాత రామ్ తాళ్లూరి ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుండగా, సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా సురేందర్ రెడ్డి తనదైన శైలిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హీరోయిన్ విషయంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం సినిమాకు విపరీతమైన హైప్‌ను తీసుకొచ్చింది, మొదట ప్రభాస్ సినిమా వార్తలతో వెలుగులోకి వచ్చిన ఇమాన్వీ పేరు వినిపించినా, ఇప్పుడు సాక్షి వైద్య వైపు మొగ్గు చూపడం వెనుక దర్శకుడికి ఆమెపై ఉన్న నమ్మకమే ప్రధాన కారణమని తెలుస్తోంది. 'ఏజెంట్' సినిమా సమయంలోనే ఆమె నటన, స్క్రీన్ ప్రెజెన్స్ పట్ల సురేందర్ రెడ్డి ఆకర్షితులయ్యారు, ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా సాక్షికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అప్పుడే ఊహించారు. ఇప్పుడు శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో ఆమెకు గోల్డెన్ లెగ్ అనే ముద్ర పడింది, ఇది పవన్ సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో, 'ఓజీ' ఇచ్చిన మాసివ్ హిట్ తర్వాత వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2027 సంక్రాంతి బరిలో ఈ చిత్రాన్ని నిలపడం ద్వారా పండుగ సీజన్ అడ్వాంటేజ్‌ను పూర్తిగా వాడుకోవాలని చిత్ర బృందం భావిస్తోంది, ఇందుకోసం జూన్ నుంచి నిరంతరాయంగా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. కేవలం కమర్షియల్ హంగులే కాకుండా, సామాజిక అంశాలను మేళవిస్తూ సురేందర్ రెడ్డి మార్క్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా వక్కంతం వంశీ డైలాగ్స్ రాస్తున్నారని, ముఖ్యంగా పొలిటికల్ టచ్ ఉన్న మాస్ ఎలిమెంట్స్ థియేటర్లలో ఈలలు వేయించేలా ఉంటాయని సమాచారం. సాక్షి వైద్యకు ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు, ఎందుకంటే మెగా హీరోల సరసన నటించే అవకాశం రావడం ఒక ఎత్తయితే, ఏకంగా పవర్ స్టార్ పక్కన మెయిన్ లీడ్‌గా నటించడం ఆమెను స్టార్ హీరోయిన్ల లీగ్‌లోకి తీసుకెళ్తుంది.

# పాక్‌ను సూపర్-8 చేర్చిన ఓపెనర్.. టాప్ స్కోరర్‌గా 'స్వార్థపరుడు'..!




టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ తదుపరి దశకు అర్హత సాధించింది. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన పాక్ సూపర్ 8లో అడుగుపెట్టింది. ఈ మ్యాచ్‌లో పాక్ ఓపెనర్ ఫర్హాన్ అజేయ శతకం బాదాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ ఓవర్‌లోనే డకౌట్ అయినప్పటికీ.. మిగతా మూడు మ్యాచ్‌ల్లో కలిపి 220 పరుగులు చేసిన ఫర్హాన్.. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానానికి ఎగబాకాడు. పాకిస్థాన్ జట్టు టీ20 వరల్డ్ కప్‌లో సూపర్-8 దశకు చేరింది. నెదర్లాండ్స్‌పై కష్టం మీద గెలిచి.. భారత్ చేతిలో ఓటమితో ఒత్తిడికి లోనైన పాకిస్థాన్.. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మాత్రం అదరగొట్టింది. కొలంబో వేదికగా బుధవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ప్రత్యర్థిని 97 పరుగులకే ఆలౌట్ చేసిన పాక్.. 102 పరుగుల భారీ తేడాతో గెలిచి సూపర్-8లో అడుగుపెట్టింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే డకౌట్‌గా వెనుదిరిగిన పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ .. నమీబియాపై అజేయ శతకం బాదాడు. 11 ఫోర్లు 4 సిక్సర్ల సాయంతో 58 బంతుల్లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ సైమ్ అయూబ్ (14 పరుగులు), ఖవాజా నఫయ్ (5) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. కానీ కెప్టెన్ సల్మాన్ ఆఘా (23 బంతుల్లో 38), షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36)తో కలిసి ఫర్హాన్ పాకిస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. ఓ దశలో 27 బంతుల్లో 30 రన్స్ మాత్రమే చేసిన ఫర్హాన్ ఆ తర్వాత చాలా వేగంగా పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్ ముగిసే సరికి 99 పరుగులతో ఉన్న ఫర్హాన్.. 20వ ఓవర్ తొలి బంతికి షాదాబ్ సింగిల్ తీసి ఇవ్వడంతో.. తర్వాతి బంతికి శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా టీ20 వరల్డ్ కప్‌లో అహ్మద్ షెహజాద్ తర్వాత సెంచరీ చేసిన రెండో పాకిస్థానీ బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. అయితే ఈ ఓవర్లో షాదాబ్ రెండు సిక్సర్లు కొట్టగా.. ఫర్హాన్ రెండు బంతుల్లో ఒక్క పరుగు మాత్రమే చేశాడు. ఆఖరి ఓవర్లో సెంచరీ కోసం సింగిల్ తీసిన ఫర్హాన్ స్వార్థపరుడంటూ భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మండిపడ్డాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా.. ఉస్మాన్ తారిఖ్ (4 వికెట్లు), షాదాబ్ ఖాన్ (3 వికెట్లు) దెబ్బకు 97 పరుగులకే కుప్పకూలింది. నమీబియా బ్యాటర్లలో ఓపెనర్ లారెన్ స్టీన్‌కాంప్ (23), అలెగ్జాండర్ వోల్‌షెంక్ (20) మాత్రమే డబుల్ డిజిట్ మార్క్ అందుకోగా, మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. పాకిస్థాన్ బ్యాటర్ ఫర్హాన్.. గత ఏడాది జరిగిన ఆసియా కప్‌లో బుమ్రా బౌలింగ్‌లో మూడు సిక్సులు కొట్టాడు. భారత్‌పై హాఫ్ సెంచరీ చేశాక గన్ షూట్ సెలబ్రేషన్స్‌తో వివాదానికి తెర తీశాడు. ఈ టీ20 వరల్డ్ కప్‌లోనూ బుమ్రా బౌలింగ్‌లో అతడు సిక్సులు కొడతాడని ఫ్యాన్స్ భావించారు. కానీ హార్దిక్ వేసిన ఫస్ట్ ఓవర్లోనే ఫర్హాన్ ఔటయ్యాడు. భారత్‌తో మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ, మిగతా మ్యాచ్‌ల్లో ఫర్హాన్ సత్తా చాటాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 47 రన్స్ చేసిన ఫర్హాన్.. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో 73 రన్స్ చేశాడు. చిన్న జట్లపై చెలరేగిన ఆడిన ఫర్హాన్.. ఈ టీ20 వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఫర్హాన్ 4 మ్యాచ్‌ల్లో 73.33 యావరేజ్‌తో 220 పరుగులు చేశాడు. సౌతాఫ్రికా కెప్టెన్ అయిడెన్ మార్‌క్రమ్ 178 రన్స్‌తో రెండో స్థానంలో ఉండగా.. ఇషాన్ కిషన్ 176 రన్స్‌తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.




# పవన్‌కి జోడీగా శర్వానంద్ హీరోయిన్?..

పవన్ కల్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రంపై మరో ఆసక్తికర వార్త వినిపిస్తోంది. వక్కంతం వంశీ కథ అందిస్తున్న ఈ సినిమాను రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండగా, 2027 సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొదట ఈ ప్రాజెక్ట్‌లో ఇమాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం 'నారీ నారీ నడుమ మురారి'తో గుర్తింపు పొందిన సాక్షి వైద్యను కథానాయికగా ఫైనల్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. యూత్ నుంచి ఫ్యామిలీస్ వరకు, మాస్ నుంచి క్లాస్ ఆడియన్స్ వరకు ఆయన సినిమాలు చూడాలని ఎదురుచూస్తుంటారు. ఓ వైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే వరుసగా సినిమాలు చేస్తోన్న ఆయన గతేడాది 'ఓజీ'తో తన కెరీర్లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఆ చిత్రం పవన్‌ని రూ.300 కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఇదే ఉత్సాహంలో పవన్ మరో సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' మూవీ మార్చి 26న విడుదల కానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో భారీ సినిమా రూపుదిద్దుకోనున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించి హీరోయిన్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పవన్‌కి జోడీగా 'ఫౌజీ' బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నట్లుగా ఇటీవల వార్తలొచ్చాయి. పవన్ కళ్యాణ్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని అనుకున్న సురేందర్ రెడ్డి .. ఇమాన్వీ తీసుకోవాలని ఫిక్స్ అయినట్లు వార్తలొచ్చినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇమాన్వీ అయితే తమ హీరో పక్కన బాగుంటుదని మెగా ఫ్యాన్స్ కూడా సంబరపడిపోయారు. అయితే అది జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుతం రేసులోకి మరో హీరోయిన్ ఎంటర్ అయినట్లు తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు సాక్షి వైద్య . ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో హిట్టు అందుకున్న ఈ బ్యూటీని హీరోయిన్‌గా తీసుకోవాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. సాక్షి వైద్య 'ఏజెంట్' మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన ఆ చిత్రానికి సురేందర్ రెడ్డే డైరెక్టర్ కావడం విశేషం. ఆ తర్వాత ఆమె మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'గాండీవధారి అర్జున' మూవీలో నటించింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశ పరిచినా సాక్షి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. అయితే వరుస పరాజయాల నేపథ్యంలోనే ఆమెకు సరైన అవకాశాలు రాలేదు. చివరికి శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'లో ఛాన్స్ దక్కించుకోవడంతో పాటు మంచి హిట్టుని కూడా ఖాతాలో వేసుకుంది. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ మేకర్స్ నుంచి వరుస ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్‌కి జోడీగా సాక్షి వైద్యని తీసుకోవాలనుకుంటున్నారన్న వార్త ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఇదే నిజమైతే ఆమె పంట పండినట్లేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కలయికలో రానున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది, ఎందుకంటే వీరిద్దరి కాంబినేషన్ కోసం అభిమానులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉంటూనే తన సినిమా కట్టుబాట్లను పూర్తి చేసేందుకు పవన్ సిద్ధమవ్వడం, అందులోనూ వక్కంతం వంశీ వంటి పవర్‌ఫుల్ రైటర్ అందించిన స్క్రిప్ట్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నిర్మాత రామ్ తాళ్లూరి ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుండగా, సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా సురేందర్ రెడ్డి తనదైన శైలిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హీరోయిన్ విషయంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం సినిమాకు విపరీతమైన హైప్‌ను తీసుకొచ్చింది, మొదట ప్రభాస్ సినిమా వార్తలతో వెలుగులోకి వచ్చిన ఇమాన్వీ పేరు వినిపించినా, ఇప్పుడు సాక్షి వైద్య వైపు మొగ్గు చూపడం వెనుక దర్శకుడికి ఆమెపై ఉన్న నమ్మకమే ప్రధాన కారణమని తెలుస్తోంది. 'ఏజెంట్' సినిమా సమయంలోనే ఆమె నటన, స్క్రీన్ ప్రెజెన్స్ పట్ల సురేందర్ రెడ్డి ఆకర్షితులయ్యారు, ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా సాక్షికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అప్పుడే ఊహించారు. ఇప్పుడు శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో ఆమెకు గోల్డెన్ లెగ్ అనే ముద్ర పడింది, ఇది పవన్ సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో, 'ఓజీ' ఇచ్చిన మాసివ్ హిట్ తర్వాత వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2027 సంక్రాంతి బరిలో ఈ చిత్రాన్ని నిలపడం ద్వారా పండుగ సీజన్ అడ్వాంటేజ్‌ను పూర్తిగా వాడుకోవాలని చిత్ర బృందం భావిస్తోంది, ఇందుకోసం జూన్ నుంచి నిరంతరాయంగా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. కేవలం కమర్షియల్ హంగులే కాకుండా, సామాజిక అంశాలను మేళవిస్తూ సురేందర్ రెడ్డి మార్క్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా వక్కంతం వంశీ డైలాగ్స్ రాస్తున్నారని, ముఖ్యంగా పొలిటికల్ టచ్ ఉన్న మాస్ ఎలిమెంట్స్ థియేటర్లలో ఈలలు వేయించేలా ఉంటాయని సమాచారం. సాక్షి వైద్యకు ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు, ఎందుకంటే మెగా హీరోల సరసన నటించే అవకాశం రావడం ఒక ఎత్తయితే, ఏకంగా పవర్ స్టార్ పక్కన మెయిన్ లీడ్‌గా నటించడం ...



## కల్ట్ సినిమాపై ఫోకస్ పెట్టిన విశ్వక్ సేన్..

వరుస పరాజయాల్లో ఉన్న యంగ్ హీరో విశ్వక్ సేన్, ఇటీవల 'ఫంకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అనుదీప్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో మరోసారి తన స్వీయ దర్శకత్వంలో హిట్టు కొట్టాలని ఫిక్స్ అయ్యాడు మాస్ కా దాస్. తాజాగా 'కల్ట్' మూవీ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. ఇది ఇండియన్ సినిమాలోనే తీవ్రమైన హింసతో కూడిన మొట్టమొదటి స్లాషర్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ వైలెంట్ పోస్టర్ షేర్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నారు. ఓవైపు హీరోగా నటిస్తూనే, మరోవైపు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం 'కల్ట్' అనే సినిమా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందించారు విశ్వక్ సేన్ ఇంతకముందు తాను హీరోగా నటిస్తూ 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో గతేడాది 'కల్ట్' మూవీని అనౌన్స్ చేశారు. గ్రాండ్ గా టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు. దీన్ని తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ఉన్నట్టుండి ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. 'కల్ట్' మూవీ టీజర్‌ను 2026 ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "వార్నింగ్: మోస్ట్ వైలెన్స్ జరగబోతోంది. అదే రోజు మధ్యాహ్యం 3 గంటల నుంచి టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. 'కల్ట్' అనేది ఇండియన్ సినిమాలో తీవ్రమైన హింసతో కూడిన ఫస్ట్ స్లాషర్ అని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను షేర్ చేసుకున్నారు. 'కల్ట్' టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో విశ్వక్ సేన్ సూటు బూటు వేసుకొని, స్టైల్ గా సిగరెట్ తాగుతూ.. చేతిలో ఒక పెద్ద గొడ్డలి పట్టుకొని కనిపిస్తున్నాడు. ఏరులై పారుతున్న రక్తాన్ని చూస్తుంటే, ఇందులో హింస ఏ రేంజ్ లో ఉంటుందో అర్థమవుతోంది. అందుకేనేమో "ఇది బొమ్మ కాదు. జోక్ కాదు. పిల్లల కోసం అసలే కాదు" అని విశ్వక్ సేన్ హెచ్చరిస్తున్నాడు. అది ఎలాంటి కల్ట్ కంటెంట్ అనేది టీజర్ వచ్చిన తర్వాత అందరికీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. విశ్వక్ సేన్ గత కొన్నాళ్లుగా వరుస ఫ్లాప్స్ లో ఉన్నారు. లాస్ట్ ఇయర్ వాలెంటైన్స్ డేకి వచ్చిన 'లైలా' సినిమా డిజాస్టర్ గా మారగా.. ఈ ఏడాది ప్రేమికుల దినోత్సవం సందర్భంగా వచ్చిన 'ఫంకీ' మూవీ కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. అనుదీప్ కేవీ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకి మొదటి ఆట నుంచే మిశ్రమ స్పందన వచ్చింది. దానికి తగ్గట్టుగానే కలెక్షన్స్ వస్తున్నాయి. అయితే విశ్వక్ సేన్ ఈ సినిమా ఫలితం గురించి పెద్దగా ఆలోచించకుండా, వెంటనే తన నెక్ట్ మూవీపై ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతోంది. అందుకే 'ఫంకీ' రిలీజైన ఐదు రోజుల్లోనే 'కల్ట్' సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. మరి ఈ చిత్రమైనా మాస్ కా దాస్ కి హిట్టిస్తుందేమో చూడాలి.




## ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్‌కి రామ్‌చరణ్ మూవీ టైటిల్?

జూనియర్ ఎన్టీఆర్ ఉ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్)కు టైటిల్ మార్పు జరిగే అవకాశాలు ఉన్నట్లు తాజా టాక్. మేకర్స్ 'బ్రూస్‌లీ' పేరును పరిశీలిస్తున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉంటే, షూటింగ్ సమయంలో ఎన్టీఆర్ అస్వస్థతకు గురయ్యారన్న ప్రచారం మధ్య ఆయన తాజా ఎయిర్‌పోర్ట్ లుక్ వైరల్ అయింది. ప్రస్తుతం జోర్డాన్‌లో కీలక యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. అధికారిక టైటిల్ ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్టైనర్ 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్)పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, అనిల్ కపూర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రశాంత్ నీల్ మార్క్‌లో హై వోల్టేజ్ సన్నివేశాలతో సినిమా తెరకెక్కుతున్నట్లు సమాచారం. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని 2026 జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే ఇటీవల ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ఎన్టీఆర్ అస్వస్థతకు గురయ్యారనే వార్తలు అభిమానుల్లో ఆందోళన రేకెత్తించాయి. వరుస నైట్ షూట్స్, కఠినమైన యాక్షన్ సన్నివేశాలు, వాతావరణ మార్పుల కారణంగా ఆయనకు జ్వరం, బలహీనత వచ్చినట్లు టాక్ వినిపించింది. ఈ ప్రచారం నడుమ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎన్టీఆర్ కనిపించిన తాజా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్లిమ్ ఫిట్ బాడీ, లాంగ్ బియర్డ్, చెవికి రింగ్, హుడ్డీతో స్టైలిష్‌గా కనిపించిన ఆయన లుక్ అభిమానులను ఫిదా చేసింది. "ఇదే డ్రాగన్ ఫైనల్ లుక్" అంటూ ఫ్యాన్స్ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. పూర్తి ఎనర్జీతో కనిపించిన ఎన్టీఆర్‌ను చూసి అభిమానుల్లో ఊరట చెందారు. ప్రస్తుతం ఈ చిత్రం నెక్స్ట్ షెడ్యూల్‌ను విదేశాల్లో ప్లాన్ చేశారు. ముఖ్యంగా జోర్డాన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొననుంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌లో రా యాక్షన్‌కు పెద్ద పీట వేస్తున్న ఈ సినిమా విజువల్‌గా గ్రాండ్‌గా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో ఈ మూవీ టైటిల్ మార్పుపై కూడా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com